# మామయ్య పొలంలో కామినీపిశాచి

రచన: "నాగమణి"

రాత్రి పదిగంటలు దాటింది. ఊరంతా మాటు మణగివుంది. ఊరి బయట పొలాలవైపు నిశ్శబ్దం తాండవిస్తున్నది కీచు రాళ్ల అరపులుతప్ప మరే సవ్వడి లేదు. పొలాల్లో చాలవరకు నూర్పిళ్ళు పూర్తి అయిపోయాయి పెద్ద భూస్వాముల కమతాల్లో మటుకు ఇంకా పూర్తికాలేదు. కళ్ళాల్లో కంకులు రాసులుగా పోసివున్నాయి. పగటి పూట చూస్తే ధాన్యలక్ష్మి అక్కడ తాండవం చేస్తున్నదా అనిపిస్తుంది.

ఆ కళ్ళం (కంకులు నూర్పిడిచేసేచోటు) ఊళ్లోకల్లా పెద్ద ఖామందు శేషగిరిది. కళ్లంలో విత్తనాలకుగాను పదిబస్తాల గింజలు ఒక వైపున పేర్చి వున్నాయి. మిగతావి కళ్ళంలో విశాలంగా పరచబడి వున్నాయి. శేషగిరి పొలం పనుల్లో తీరికలేక తోడుగా వుండేందుకు తన మేనల్లుడు గోపాలంను పిలిపించాడు. గోపాలం, శేషగిరి పాలేరు సుబ్బయ్యా యిద్దరూ కళ్ళంలో కాపలా వున్నారు ఆ రాత్రి.

పట్నంలో చదువు కుంటున్న గోపాల్‌కు పల్లెటూరి వాతావరణం వింతగా తోచింది, మామయ్యతోపాటు పగలల్లా పొలంలో కంకుల కోత మొదలైనవన్ని చూస్తుండేవాడు. రాత్రి పూట మామూలుగా శేషగిరి వెళ్తుండేవాడు కాపలాకూ కాని ఆ రోజు పొగాకు బ్యారనుల వద్ద పని వుండడంవల్ల గోపాలుని పొలానికి పంపించాడు.

గోపాలం, సుబ్బయ్యా యిద్దరూ మేలుకొనే వున్నారు. పగలల్లా శ్రమించి నందువల సుబ్బయ్య నెమ్మదిగా జోగుతున్నాడు. గోపాల్ మేలుకొనే కూర్చున్నాడు. నిద్ర పోతున్న సుబ్బయ్యను చూచి నెమ్మదిగా నవ్వుకున్నాడు గోపాల్

చుట్టూ నిశ్శబ్దం. ఒంటరిగా గోపాల్ అలవాటులేని కారణంగా ఒంటరితనాన్ని భరించలేక పోయాడు గోపాల్. సుబ్బయ్యను లేపుదామనుకున్నాడు. కాని గురకలు పెట్టున్న అతనివైపు చూచి మనసు మార్చుకున్నాడు.

దూరంగా చెట్లు దయ్యాల్లా కనబడుతున్నాయి. దయ్యాలన్న విషయం జ్ఞాపకం రాగానే గుండెదడ బయలుదేరింది గోపాలానికి. ఛ ఛ తానంత పిరికివాడు కాదు. దయ్యాలు లేవని మధ్యాహ్నం మామయ్యతో వాదులాడిన విషయం జ్ఞాపకం వచ్చింది. కాని మామయ్య ఏమన్నాడు? "మామూలు కొరివిదయ్యాలు లెక్కలేదనుకో. ఈ మధ్య కామినీ దయ్యాలు బాగా తిరుగుతున్నాయి." మామయ్య అన్న మాటలు, చెవుల్లో గింగురు మంటున్నవి. దయ్యాలు లేవని తానన్నాడే కాని....నిజంగా దయ్యాలు వస్తే? గుండెదడ హెచ్చింది గోపాలానికి. చుట్టూ చూడలేక పోయాడు. దూరంగా చెట్లు గాలికి శివంపట్టినట్లు ఊగుతూ దయ్యాలన్న భ్రాంతిని కలిగించాయి. వెంటనే గోపాలం చెయ్యి బ్యాటరీ లైటుమీద పడింది. ఐదు బ్యాటరీలు కొత్తవి వేసి తీసుకొచ్చాడా రోజు తను. ఒక్కసారి వెలిగించి చూచుకొని తృప్తిపడ్డాడు. కొంచెం ధైర్యం వచ్చింది. ఛ ఛ దయ్యాలు లేవు. ఉన్నా నన్నేం చేస్తాయి? అనుకున్నాడు.

గుండె దిటవు కోసం నెమ్మదిగా ఏదో పాట పాడడం మొదలెట్టాడు. రేడియం డయలు వాచీలో రెండు ముళ్ళూ పన్నెండు వద్ద కలుసుకొని వున్నాయి ప్రేమికుల్లాగా. సుబ్బయ్య గురకలు పెట్తున్నాడు. ఉన్నట్లుండి ఏదో శబ్దమై ఉలికి పడ్డాడు గోపాలం. జాగ్రత్తగా విన్నాడు. ఏమీ వినపడలేదు. ఎందుకైనా మంచిదని 'ఎవరక్కడ?' అని పెద్దగా కేకేశాడు. ఈ సారి ఏమి విన్పించలేదు. మళ్ళీ ఏదో శబ్దం వినపడింది. ఈ సారి జాగ్రత్తగా విన్నాడు. గాజుల చప్పుడది. అంతే. ఒణికి పోయాడు గోపాలం. అర్ధరాత్రి....ఊరిబయట. కామినీ పిశాచి కాదు గదా!

బ్యాటరీ లైటును ఒక్క వుదుటున అందుకున్నాడు మీట నొక్కాడు. ఆ వెలుతురులో గింజల బస్తాలు, కళ్ళంలో కంకులు కనిపించాయి. చుట్టు ప్రక్కలకు ఆ వెలుగును ప్రసరింప జేశాడు. ఎదురుగా ఒక చెట్టువద్ద ఏదో ఆకారం తన వైపుకే కదలివస్తున్నది. టార్చిలైటు వెలుగులో ఎవరో ఒక ట్రీ మెరిసిపోతూ వస్తూవుంది. తాను... 

చిన్నప్పుడు దయ్యాల కథలెన్నో విన్నాడు. వాటిలోలాగ ఈ దయ్యానికి చాటంత చెవులు గాని తాటికాయలంత కళ్ళుగాని లేవే? ఎవరో దేవలోకంనించివచ్చిన దేవకన్యో, గంధర్వ కన్యో యైవుండాలి. ఎంత అందంగా వుంది! అలాటి అందం తన జీవితంలో ఎన్నడూ తటస్థపడలేదు. తను చదివే కాలేజీలో ఒక పెద్ద ఆడపటాలం వుందిగాని అందులో యిలాంటి యువతిని తానెన్నడేని చూచాడా? గోపాలం యిలా ఆలోచించుకుంటూ పోతున్నాడు. ఆ యువతి యింకా దగ్గరకు వచ్చింది. ఇద్దరి మధ్యా పది అడుగులుగూడ దూరం వుండదు. గోపాలం ఆలోచనా ప్రవాహానికి బ్రేకు పడింది గుండె ఎక్స్‌ప్రెస్ స్పీడులో కొట్టుక లాడుతున్నది. కామినీ పిశాచి కాదుగదా కొంపతీసి! అనుకున్నాడు. మరు క్షణంలో అతనిదృష్టి ఆ యువతి కాళ్ళమీద పడింది. కాళ్ళు మామూలుగానే వున్నాయి. గుండెధైర్యం వచ్చింది గోపాలానికి. దయ్యాలకు కాళ్ళు వెనుదిరిగి, మడిమలు ముందుకు వచ్చివుంటాయని ఎప్పుడో విన్నాడు, ఛ. ఈమె పస్తే దయ్యంకాదు. అదే........నన్ను చూచి నవ్వుతున్నదే?

ఆ యువతి యింకా దగ్గరకు వచ్చింది. ఆమె వేళ్ళు మెరుస్తున్నాయి. గోపాలాన్ని ఆహ్వానిస్తున్నాయి. కాని, ఇంతవరకు ఏలాటి 'అనుభవము' లేని గోపాలంకు ఆ చూపులు ఎలా అర్ధమౌతాయి? జీవితంలో పనికొచ్చే యిలాటి విషయాలు వాళ్ళ కాలేజీ చదువు బోధించదు. అనుభవంగల స్త్రీ కాబోలు గోపాలం విషయం క్షణంలో పసిగట్టింది. వెంటనే రెండు చేతులు గోపాలం మెడకు పెనవేసి, ముఖం ముందుకు వంచి ముద్దు పెట్టుకుంది.

అంతే, అతనిలోని రక్తం వెద జల్లబడింది నరనరాల్లోకి. అంతవరకు జడుని లాగా ఊరికే వున్నందుకు తన్నుతాను నిందించుకున్నాడు. గోపాలం రెండు చేతులు ఆమె నడుమును పెనవేసి దగ్గరకు లాక్కున్నాయ్, ఆమె గువ్వలా అతనిలో ఒదిగిపోయింది.


ఆతనిని చుట్టూ నున్న భయంకర నిశ్శబ్దం, కీచురాళ్ళ అరపులు, దయ్యాల భయం ఏవీ అవరించలేదు. అతనికి తెలిసిందల్లా ఆమె ఒక్కతే. రాత్రికి తాను తెచ్చుకున్న మంచం మీదికి లాక్కుపోయాడు. ఆమె మెదలకుండా ఈ అనుభవము కోసమే వేచి యున్నట్లు ఆత్రుతతో అతనిలో కరగి పోసాగింది. మంచంమీద ఇద్దరన్న భావంలేకుండా గడిచిపోతున్నది.

తనకు యీ 'అదృష్టం' పట్టడానికి అవకాశం కల్పించి నందుకు శేషగిరి మామయ్యకు ధన్యవాదాలర్పించాడు మనస్సులోనే. ఇంతలో కళ్ళంలో ఏదో చప్పుడైనట్లు తోచిందతడికి. లేవబోయినాడు. ఆయువతి తన బలమైన తొడలతో గోపాలం నడుము ను అదిమి పట్టుకుంది. అలా 'మధ్య'లో లేవ గూడదని గోపాలానికి యింకా తెలియదు. కదలలేక పోయినాడతడు. మామయ్యా తన్ను కాపలాకు పంపించాడన్న విషయం మర్చిపోయాడు, స్త్రీ సౌందర్యపు లోతులు కనుగొనే ప్రయత్నంలో వున్నాడు. ఏదో మాట్లాడబోయాడు. ఆమె పెదవులు. అతన్ని మధ్యలోనే ఆపివేసాయి. గడిచిపోతున్నది రాత్రి వేగంగా నిద్రాదేవి ఒడిలో ఒరిగిపోయాడు అలసిన గోపాలం నిశ్శబ్దంగా.

ఉలికిపడి లేచాడు గోపాలం. కళ్ళు నులుముకుంటూ తన ముందున్న వ్యక్తులను చూచాడు. ఎదురుగా శేషగిరి మామయ్యా పాలేరు సుబ్బయ్యా. మళ్ళీ ఉలికిపడ్డాడు రాత్రి జ్ఞాపకంతో.

'ఏరా! రాత్రి మంచి నిద్ర పట్టినట్టుందే' అన్నాడు శేషగిరి. సిగ్గుతో కుంచించుకు పోయాడు గోపాలం. ఏమీ జవాబు చెప్పలేక పోయాడు. తల వంచుకొని 'అదికాదు మామయ్యా' అంటూ తడబడ్డాడు.

'అబ్బాయ్, నువ్వేమీ చెప్ప నక్కరలేదు. అన్ని విషయాలు నాకు తెలుసులే. అదుగో అటు చూడు' అంటూ దూరంగా చెట్లకేసి చూపించాడు.



గోపాలం ఆవైపు చూచాడు. నన్నని పొగ మంచులో నిశ్శబ్దంగా నిద్రిస్తున్న రెండు వేప చెట్లు, ఆ చెట్లకు విరిచికట్టి వేయబడిన నలుగురైదుగురు మనుషులు కనిపించారతనికి. వాళ్ళెవరో, ఎందుకు వాళ్ళ నలా కట్టేశారో తెలియలేదతనికి. ఏమిటన్నట్లుగా మామయ్యా వైపు చూచాడు.

'ఒరే గోపీ, ఇది మీ బస్తీ కాదురా. అనలైన పల్లెటూరురా. ఇక్కడున్నారే వీళ్ళు మీ పట్నం దొంగలని మించిన ఘటాలు. అసలింతకూ సంగతేమిటంటే, అదుగో అటు చూడు; కళ్ళంలో గడ్డి చాటున ఆరుబస్తాల్లో జనుములున్నాయి. ఒక్కో బస్తా నూరు రూపాయలకుపైగా అవుతుంది. వాటి కోసం వచ్చార్రా వీళ్ళు. నేను యిక్కడ వున్నానని తెలిసివుంటే యీ చాయలకు రావడానికి వాళ్ళకు దమ్ములుండవు. కాని నేను యిక్కడ లేని సంగతి, అలవాటులేని కొత్తవాడివి నీవున్న సంగతి ఎలాగో తెలుసుకున్నారు. అంతే. రాత్రికి రాత్రి ముఠా బయలు దేరింది. నీవు కొత్త ఐనప్పటికీ, మేలుకొనే వున్నావు. ఏం చేయాలి? వాళ్ళు పరిస్థితి యిలా వుంటుందని ముందే ప్లాను వేసుకొన్నారు గాబోలు, దాని ప్రకారం నీ దగ్గరకు ఎవర్నో పంపించారు నేను ముందుగానే వూహించి చెప్పాను యిలాటి కామినీపిశాచాలసంగతి....' అంటూ గోపాలంవైపు చూచాడు శేషగిరి. గోపాలం తల వంచుకున్నాడు

'ఫర్వాలేదబ్బాయ్! ఇటువంటివి మామూలే. నువ్వేమో వయసులో వున్న వాడివి. నీపనిలో నువ్వున్నావు. వాళ్ళపని వాళ్ళు చూచుకున్నారు.''

'ఐతే సుబ్బయ్యను వాళ్ళు చూడలేదన్న మాట' కష్టం మీద మాట పెగిలివచ్చిందతనికి.

'చూచి వుంటే యింత గ్రంధమే జరక్కపోను. సుబ్బయ్యా మండె చాటున నిద్రపోతున్నాడు. ఈ గలభాకు నిద్రనుంచిలేచి అసలుసంగతి గ్రహించాడు. నువ్వేమో కొక్కొకుడుప్రాసిన పోజుల్లో వుండి వుంటావు. అందుకని నిన్ను లేపలేదు. ఇంతలో నాకు బ్యారనుల వద్ద పని ఐపోవడంవల్ల యిక్కడికి వచ్చేశాను. చూస్తే ఇదీ సంగతి. తర్వాత ఎలాగో వాళ్ళను పట్టుకున్నామనుకో. అదుగో రాత్రి నీవద్దకు వచ్చిన మనిషి. మండె చాటున వుంది చూడు. ఇహ లాభంలేదురా, నీకు త్వరలో పెళ్ళి చేసెయ్యాలి....'' మామయ్యా మాటలు వింటూనే అప్రయత్నంగా మండెవైపుకు వెళ్ళాడు గోపాలం. బాల భానుని లేత కిరణాల్లో ఆ యువతి కట్టుకున్న తెల్లచీర మెరిసిపోతూ వుంది. నిద్రలేని కళ్ళతో గోపాలం వైపు చూచింది ఆ యువతి.

'ఎందుకైనా మంచిది. ముందు డాక్టరు దగ్గరకు వెళ్ళి యింజక్షను తీసుకో....' అంటున్న శేషగిరి మాటలు గోపాలానికి వినిపించలేదు. తనకు రాత్రి స్వర్గాన్ని చూపించిన ఆ స్త్రీ....కామినీ పిశాచి వైపు చూస్తుండి పోయాడు.

★